



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్

సాగని సాగు...

- ఇప్పటి వరకు 8 శాతమే
- లోటు వర్షపాతంతో ముందుకు పడని అడుగులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో సాగు ఆశించిన రీతిలో ముందుకు సాగడం లేదు. లోటు వర్షపాతంతో విత్తనాలు వేసేందుకు అన్నదాతలు అడుగులు ముందుకు వేయడం లేదు. వరుసగా నష్టాలు మూటగట్టుకుంటుండడంతో విత్తనం విత్తాలా వద్దా అనే సందేహాలు రైతుల్లో నెలకొన్నాయి...

వ్యవసాయమే ప్రధానంగా ఉన్న జిల్లాల్లో కర్నూలు జిల్లా ఒకటి. తొలకరి వర్షాలు ప్రారంభమై దాదాపు నెల కావస్తున్నా ఇప్పటివరకు ఖరీఫ్ సాగుకు అడుగులు ముందుకు పడడం లేదు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు సాధారణ సాగులో కేవలం 8.2 శాతం మాత్రమే విత్తనాలు వేశారు. జిల్లాలో మొత్తం సాధారణ సాగు 10,53,900 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 86,770 ఎకరాల్లో మాత్రమే రైతులు విత్తనాలు వేశారు. జూన్ నెలలో 77.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 46.9 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. వర్షాలు ఆశించిన రీతిలో కురవకపోవడంతో విత్తనం విత్తేందుకు రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాధారణ సాగు 6,25,067.5 ఎకరాలు కాగా ఇప్పటివరకు 65,155 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. 10.4 శాతం పంట మాత్రమే సాగయింది. వర్షం లేకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రాంతాల్లో పత్తి చెట్లు ఎండిపోతున్నాయి. వేరుశనగ సాధారణ సాగు 1,66,407.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 10,755 ఎకరాల్లో మాత్రమే విత్తనాలు వేశారు. వరి సాధారణ సాగు 32,272.5 ఎకరాలు కాగా 30 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. కంది సాధారణ సాగు 59,822.5 ఎకరాలు కాగా 2,520 ఎకరాల్లో, పొద్దుతిరుగుడు సాధారణ సాగు 1,490 ఎకరాలు కాగా 287.5 ఎకరాల్లో విత్తనాలు విత్తారు. ఆముదం సాధారణ సాగు 20,357.5 ఎకరాలు కాగా 2,562.5 ఎకరాల్లో, మిరప సాధారణ సాగు 48,410 ఎకరాలు కాగా 1240 ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది మిర్చి పంట తెగుళ్లతో భారీగా నష్టాలు మూటగట్టుకోవడంతో రైతులు ఈఏడాది మిరప సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉల్లి సాధారణ సాగు 38,582.5 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1267.5 ఎకరాలు మాత్రమే సాగు చేశారు. టమోటా సాధారణ సాగు 5,257.5 ఎకరాలు కాగా 190 ఎకరాల్లో సాగు ప్రారంభించారు. ఇతర పంటల సాధారణ సాగు విస్తీర్ణం 29,175 కాగా 1,967.5 ఎకరాల్లో సాగు చేశారు.



సాగు శాతాల్లో...

పంట	సాగైన శాతం
వరి	0.1
సజ్జ	2
మొక్కజొన్న	4.9
కొర్ర	2.6
కంది	4.2
వేరుశనగ	6.5
పొద్దుతిరుగుడు	19.3
ఆముదం	12.6
పత్తి	10.4
మిరప	2.5
ఉల్లి	3.3
టమోటా	3.6
ఇతరములు	6.7
మొత్తం	**8.2**

చిరు ధాన్యాలపైనా ప్రభావం

లోటు వర్షపాతం ప్రభావం చిరు ధాన్యాల సాగుపైనా పడింది. జిల్లావ్యాప్తంగా సజ్జ సాధారణ సాగు 8,265 ఎకరాలు కాగా 165 ఎకరాల్లో మాత్రమే ఇప్పటి వరకు సాగు చేశారు. మొక్కజొన్న సాధారణ సాగు 10,810 ఎకరాలు కాగా 527.5 ఎకరాల్లో సాగు ప్రారంభించారు. కొర్ర సాధారణ సాగు 4,080 ఎకరాలు కాగా కేవలం 110 ఎకరాల్లో సాగు చేశారు. వర్షం అవసరమైన రీతిలో కురవకపోవడమే సాగు ముందుకు సాగకుండా పోవడానికి కారణమని పలువురు చెబుతున్నారు. అన్నదాతలు మాత్రం వర్షం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

అన్ని రంగాల్లోనూ ముందుండాలి...

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని విద్యార్థులు, యువత అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 'విద్యార్థి - యువత, ఉన్నత లక్ష్యసాధన'కు సంబంధించిన అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాయలసీమ, కర్నూలు జిల్లా విద్యార్థులు, యువత ప్రతి పోటీ పరీక్షల్లోనూ ముందుండాలన్న ఉద్దేశంతో ఈ అవగహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం ఐఎఎస్, ఐపిఎస్ లాంటి ఉన్నత చదువులకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ నిర్వహించనున్నామని వివరించారు. గురుకులం ఫర్ ఐఎఎస్ వ్యవస్థాపకులు ఆకెళ్ల రాఘవేంద్ర మాట్లాడుతూ... కర్నూలులోని సునయన ఆడిటోరియంలో ఇంతమంది విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సివిల్స్, గ్రూప్స్ సాధించాలన్న పట్టుదలతో చదవాలని తెలిపారు. యువత శక్తి ఆటంబాంబు లాంటిదని, దీనిని మంచిగా ఉపయోగించుకుని యువత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల అధినేతలు కెవి.సుబ్బారెడ్డి, ఆదిమూలపు సతీష్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి, శేషాద్రి రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మద్దయ్య, వ్యవసాయ మండలి జిల్లా చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, వైసిపి బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన లక్ష్మీకాంత్, బత్తుల లక్ష్మీ కాంతయ్య, గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్, మద్దిలేటి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన సేవలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

'జగనన్న సురక్ష' క్యాంపుల ద్వారా అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'జగనన్న సురక్ష'కు సంబంధించి వచ్చిన అర్జీలకు టోకెన్స్ రైజ్ చేసి వాటికి సర్వీసు రిక్వెస్ట్ రూపంలో నమోదు చేసి అర్జీదారులకు మెరుగైన సేవలు అందజేయాలన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 15 లక్షల టోకెన్స్ రైజ్ కాగా 13 లక్షల సర్వీసు రిక్వెస్ట్ నమోదు చేసి 11 లక్షల దరఖాస్తులను అప్రూవ్ చేసినట్లు తెలిపారు. 'జగనన్న సురక్ష' క్యాంపులు నిర్వహించినప్పుడు క్యాంపుల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. 'జగనన్నకు చెబుదాం'కు సంబంధించి ఎక్కువ శాతం రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ (ఎనర్జీ), మున్సిపాలిటీ, హోం శాఖల నుంచి దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. వాటిని బియాండ్ ఎస్-ఎల్ఎకు వెళ్లకుండా పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్‌కు సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల వారీగా సమీక్షలు నిర్వహించి, త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే ఫేజ్-2 గ్రామాలకు సంబంధించి నిర్ణీత గడువులోపు త్వరగా పూర్తి చేయాలన్నారు. శాఖకు సంబంధించి పిఎం కిసాన్ ఈ-కెవైసి అథెంటికేషన్ ఈనెల 31 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు గాను వ్యవసాయ కార్యదర్శి, వాలంటీర్, విలేజ్ సెక్రటరీలు పిఎం కిసాన్ ఈ-కెవైసి అథెంటికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. పశు సంవర్థక శాఖకు సంబంధించి జగనన్న చేయూత, జగనన్న ఆసరా పథకాల ద్వారా రైతులకు మంజూరు చేసిన పశువుల నుంచి సేకరించిన పాలను పలు జిల్లాలో ఏర్పాటు చేసిన అమూల్ కేంద్రాలకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా డాక్టర్ వైఎస్ఆర్ పశు సంచార వాహనాల ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1962కు ఫోన్ చేస్తే మెరుగైన సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి కల్పించేలా చూడడంతో పాటు వికలాంగులను కూడా ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సృజన

కాలుష్య కెనాల్‌గా కెసి...

- రక్షణ వలయం కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసి వదిలేసిన అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కెసి కెనాల్ కాలుష్య కెనాల్‌గా మారిందని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.పుల్లారెడ్డి తెలిపారు. నగరంలో ఎవరూ ఆత్మహత్య చేసుకోకూడదని, ప్రమాదానికి గురి కాకూడదని, చెత్త వేసేందుకు అవకాశం ఉండకూడదని గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి 4 కిలోమీటర్లకు పైగా కెసికి నాలుగు ఇరువైపులా రక్షణ వలయంగా ఇనుపకంచెతో అభివృద్ధి చేసి అధికారులు వదిలేశారని తెలిపారు. గురువారం సంఘం ప్రతినిధి బృందం కెసి కెనాల్ వెంట పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.50 లక్షల విలువ గల రక్షణ ఇనుప కంచె కెనాల్లో పడిపోయిందని తెలిపారు. మరో రూ.25 లక్షల విలువ గల కంచెను దొంగలు కట్ చేసుకుని ఎత్తుకెళ్లారని చెప్పారు. నగరంలో ప్రధాన రోడ్ల మధ్యలో వేస్తున్న రంగులపై ఉన్న శ్రద్ధ కెసి కెనాల్ అభివృద్ధిపై ప్రభుత్వ అధికారులకు లేదన్నారు. అభివృద్ధి పనుల పేరుతో రూ.కోట్లు ఖర్చు చేసినా, అధికారుల నిర్వహణ బాధ్యత లేకపోవడంతో ప్రజాధనం వృథా అయిందని, చెత్తాచెదారంతో కెసి కెనాల్ కాలుష్య కెనాల్‌గా మారిందని తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి చర్యలు తీసుకోవడంతో పాటు కెసి కెనాల్‌కు ఇరువైపులా మొత్తం కంచె వేయించాలని కోరారు. సంఘం నగర నాయకులు ఎం.నాగరాజు, పి.ఇక్బాల్, నగర నాయకులు కె.గోపీనాథ్, ఎస్ఆర్.గౌడు, సివి.వర్మ, ఎ.వెంకటేశ్వర్లు, కె.శీను, ఎస్.చాంద్ బాషా, సి.మధు పాల్గొన్నారు.



కెనాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఉద్యమం

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పశుతత్వానికి వ్యతిరేకంగా మానవత్వం ఫరిడవిల్లేలా జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. దేశంలో పాలకుల ప్రత్యక్ష జోక్యంతో పెరిగిపోతున్న మనువాద విధానాల కారణంగా ఆధిపత్య వర్గాల పశుతత్వం రోజురోజుకు పెరిగిపోతోందని చెప్పారు. దానిపై కెవిపిఎస్‌గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్థంతి సాక్షిగా ప్రతినబూని ఉద్యమిద్దామని తెలిపారు. గురువారం కర్నూలు నగరంలోని ఆర్ఎస్ కూడలిలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి గురుస్వామి అధ్యక్షతన జరిగిన వర్థంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆనంద్ బాబు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.విజయమ్మ, కర్నూలు న్యూ సిటీ కార్యదర్శి ఎం.భాస్కర్ మాట్లాడారు. నేడు దేశంలో మానవత్వం నశించి, పైశాచికత్వం పెట్రేగిపోతోందని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కుల అహంకారి అమాయకుడైన గిరిజనుడి ముఖంపై మూత్రం పోయడం దేశం మొత్తాన్ని కంటతడి పెట్టించిందన్నారు. అనంతపురం జిల్లాలో ప్రజలకు రక్షణ కల్పించాల్సిన సర్కిల్ ఇన్‌స్పెక్టరే ఆధిపత్యాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో 14 ఏళ్ల అమ్మాయిని అత్యాచారయత్నానికి పాల్పడితే అందుకు ఉసిగొల్పిన ముగ్గురు నిందితులను ఇప్పటిదాకా అరెస్టు చేయలేదన్నారు. చలనం లేని పాలకులు, బాధ్యత లేని అధికారుల కారణంగా దళితులు, గిరిజనులు అభద్రతాభావంలో బతుకుతున్నారని తెలిపారు. జగ్జీవన్ రామ్ వర్థంతి సాక్షిగా ప్రతిన బూని, ప్రజలను మరింత చైతన్యం చేసి ఉద్యమిద్దామని కోరారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్.చక్రపాణి, ఎం.రాజు, గోపాల్, ప్రదీప్, కరుణాకర్, విజయ్ పాల్గొన్నారు.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్థంతి సందర్భంగా ప్రతిన బూనుతున్న నాయకులు



గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

-'గీతాంజలి' అధ్వర్యంలో ఆరోగ్య సంక్షేమ కార్యక్రమం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గీతాంజలి గీతాంజలి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ వసంత కుమారి తెలిపారు. గురువారం ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో గీతాంజలి నర్సింగ్ కళాశాల విధ్యార్థులు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలను ఎంపిక చేసుకొని, వారు గర్భము దాల్చిన సమయం నుంచి బిడ్డ ఎదుగుదల, చలనం, తల్లీ బిడ్డకు కావలసిన పౌష్టిక ఆహార పదార్థాలు ఎంత నిష్పత్తిలో తీసుకోవాలి తదితర విషయాలను వారికి వివరించారు. వారికి ఉచితంగా మందులు, కోడి గుడ్లు, బ్రెడ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ టి శిరీష, సురేఖ, వై శిరీషలు విజయవంతం చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి - వెల్దుర్తి

విఒఎలకు ఉద్యోగ భద్ర కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెల్దుర్తిలోని సిఐటియు కార్యాలయంలో వివోఎల మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ పార్టీలు రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడడం, కొంతమందిని తొలగించి కొత్తవారిని ఎక్కిస్తున్నారని తెలిపారు. దీనివల్ల వివో ఏలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం, డ్రెస్ కోడ్, ఐడెంటి కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేష్, వివోఏ జిల్లా నాయకులు సూర్యచంద్ర మండల అధ్యక్షులు పద్మావతి, వివోఏలు రాధా, సుధామణి, శ్రీవిద్య, నాగలక్ష్మి, రేవతి, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

వై.జంక్షన్, సుందరయ్య జంక్షన్‌లో సర్కిల్ ఏర్పాటు చేయాలి

- కమిషనర్‌కు డివైఎఫ్ఐ, ఐద్వా వినతి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని వై.జంక్షన్, సుందరయ్య జంక్షన్‌లో సర్కిల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని డివైఎఫ్ఐ, ఐద్వా నాయకులు కమిషనర్‌ను కోరారు. డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భార్గవ తేజను గురువారం ఆయన చాంబర్లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, నాయకురాలు శిరీష, డివైఎఫ్ఐ న్యూ సిటీ కార్యదర్శి ఎస్.హుస్సేన్ భాష, నాయకులు సూర్య మాట్లాడారు. పెరుగుతున్న కర్నూలు నగరంతో పాటు రోజు రోజుకు జనాభా కూడా పెరిగి ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుందని అన్నారు. ముఖ్యంగా నగరం నడిబొడ్డు అయిన వై.జంక్షన్ నిత్యం ప్రమాదలకు నిలయంగా మారిందన్నారు. ఈ జంక్షన్ ఒకవైపు కోడుమూరు, మరొకవైపు ఉల్చాలకు దారిని విడగొడుతుందని, ఇక్కడ ఎటువంటి సర్కిల్ లేకపోవడం వలన కొత్త బస్టాండ్ నుండి వచ్చే వాహన దారులు, కోడుమూరు నుండి వచ్చే వాహన దారులు, ఉల్చాల నుండి వచ్చే వాహనదారులు ఈ జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి క్రాసింగ్‌లో కంట్రోల్ చేసుకోలేక ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు. అలాగే నిత్యం రద్దీగా ఉండే సుందరయ్య జంక్షన్‌లో కూడా కల్లూరు నుంచి వెంకటరమణ కాలనీకి వచ్చే వాహనదారులు, విఆర్ కాలనీ నుంచి కొత్త బస్టాండ్‌కు వెళ్లే వాహనదారులు క్రాసింగ్‌లో ప్రమాదాలు జరిగి రోజువారీగా చాలామంది ప్రజలు గాయాల పాలవుతున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ రెండు జంక్షన్‌లలో సర్కిల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. అలాగే సోమిశెట్టి ఎస్టేట్‌లో ఇంటర్నల్ డ్రైనేజీ లేకపోవడం వల్ల ఆ ప్రాంతంలో చిన్నపాటి వర్షం వచ్చిన పెద్ద చెరువును తలపించే విధంగా నీళ్లు నిలబడిప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యుత్ ఛార్జీల భారం దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కరెంటు బిల్లులో ఆరేడు రకాల చార్జీలు వేసింది చాలక 2014 నుండి ఇప్పటివరకు చార్జీల పేరుతో వినియోగదారుల పైన విద్యుత్ భారం వేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, నాయకులు రియాజ్ అన్నారు. గురువారం కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోజా, దౌలత్ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో అద్దె ఇంట్లో ఉన్న వారు కరెంటు వాడుకొని ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయిన ఇంట్లో ఇప్పుడు అద్దెకుండే వారిపైన భారం పడుతుందని అన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాలు పాలక ప్రభుత్వాలు చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. కరెంటు బిల్లులో ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటి, ట్రూ ఆఫ్ చార్జీలు, యఫ్‌పిపిసిఏ చార్జీలు ఇన్ని రకాలుగా ప్రజలకు తెలియకుండానే వేస్తున్నారని, ఇది చాలక ఒక యూనిట్‌పై 40 పైసలు పెంచడం పాలకులకు ఉండే ప్రేమ ఏ పాటిదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల చిన్న తరహా పరిశ్రమలు మూతపడి నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోతున్నారు. విద్యుత్ చార్జీల భారం, నిత్యాసర వస్తువుల భారం ఇది సరిపోక ఆస్తి పన్ను, చెత్త పన్ను, మంచినీటి పన్ను పెంచి ప్రజలను పీకలలోతు కష్టాల్లోకి నెట్టివేయడం సరి కాదన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

రోడ్లపై మురుగు నీటి ప్రవాహం

- ఇక్కట్లలో ప్రజలు
- బైరాపురం గ్రామాన్ని సిపిఎం బృందం పరిశీలన
- గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి అందజేత

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామంలో మురుగునీరు రహదారులపై ప్రవహిస్తుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం నాయకులు తెలిపారు. గురువారం సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న, మండల నాయకులు యస్ మధుసూదన్ గ్రామస్తులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోడ్లపై మురుగునీరు పారుతూ నిల్వ ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. గ్రామంలో ఎస్సీ, బిసి ఓసి కాలనీలలో సైడు కాలువలు లేక మురుగునీరు రోడ్లపై పారి నిల్వ ఉండి ప్రజలు నడవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్మికుల జీతాలు రాక నెలలుగా పని చేయడం లేదన్నారు. మంచినీటి ట్యాంకు వద్ద చెత్తాచెదారం పేరుకుపోయిందని, వీటిని తొలగించడంలో గ్రామపంచాయతీ విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ అధికారులు స్పందించి బైరాపురం గ్రామంలో సైడు కాలువల నిర్మాణం ఏర్పాటు చేసి, పారిశుధ్య కార్మికుల జీతాలను విడుదల చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఆయన స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రహదారులపై మురుగును పరిశీలిస్తున్న నాయకులు



జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న ఎమ్మెల్యే

జగనన్న సురక్షలో ఎమ్మెల్యేకు చేదు అనుభవం

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోని ముడుమాల, కొండాపురం గ్రామాల్లో తహసీల్దార్ శేషఫణి, ఎంపీడీఓ రాముడు గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా సి బెళగల్ మండలంలో ఏ రోడ్లు బాగా లేవని, కొండాపూరంలో డ్రైనేజీ, ముడుమాలలో ఇళ్ల బిల్లుల మాయాజాలం, ప్రారంభం చేయని అంగన్వాడీ భవనం, అలాగే బెళగల్ బస్టాండ్ విస్తరణ, ఇలా అభివృద్ధి ఏం చేశారని పలువురు కార్యక్రమం అడ్డుకొనే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా ప్రతి జులై, జనవరి కొత్త పింఛన్లు మంజూరు ఎక్కడని, అమ్మఒడి, రైతు భరోసా అందరికీ ఎప్పుడూ అందుతుందని, నిత్యావసర ధరలు, పెట్రోలు, డీజిల్, బస్సు చార్జీలు తగ్గించేదెప్పుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఆ గ్రామాల పెద్దలు కలగచేసుకోని పలువురికి నచ్చజెప్పారు. ఇక్కడే ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురైంది.

భూ హక్కు-భూ రక్షపై ఆర్‌డిఒ పర్యవేక్షణ

ప్రజాశక్తి సి బెళగల్

మండలంలో తహసీల్దార్ శేషఫణి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తిలు గురువారం భూ హక్కు - భూ రక్ష కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆర్డీఓ హరిప్రసాద్ పర్యవేక్షించారు. ఇక్కడే రైతులకు ఇబ్బందులు తొలగించేందుకు, శాశ్వత హక్కు కలిగి ఉండేందుకు చేపట్టే ఈ రీ సర్వేను పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో లక్ష్యాలను సాదించాలన్నారు.

సి బెళగల్ మండలంలో అవీ.. ఇవీ..

ప్రజాశక్తి - సి.బెళగల్

- మోడల్ స్కూల్లో 2023-2024కు ఇంటర్ లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వంశీమోహన్ రావు తెలిపారు.
- జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 తరగతులలో ఖాళీల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని బెళగల్ గురుకుల ప్రిన్సిపాల్ బలరాం పేర్కొన్నారు. 8వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.
- యనగండ్లలో డెంగ్యూ వ్యాధి నివారణకు ఈఓఆర్డీ సందీప్, మలేరియా అధికారి కృష్ణమోహన్ లు చర్యలు చేపట్టారు.


చిప్పగిరిలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

'నగరడోనా' పనులు వేగవంతం చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - చిప్పగిరి

పశ్చిమ ప్రాంతంలో పూర్తిగా వెనుకబడిపోయిన చిప్పగిరి మండలం రైతులు బాగుపడాలంటే నగరడోనా రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, డివిజన్ నాయకులు కెపి.నారాయణస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చిప్పగిరిలో రైతులనుద్దేశించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కరువు ప్రాంతమైన పశ్చిమ ప్రాంతంలో వేదవతి, నగరడోనా రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేదవతి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే 8 టిఎంసిల వరద జలాలను వినియోగించుకునే విధంగా రూ.840 కోట్లతో వేదవతిపై గూళ్యం దగ్గర లిఫ్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాలహర్వి, మొలగవల్లి దగ్గర రెండు రిజర్వాయర్లు నిర్మిస్తే ఆలూరు, హాలహర్వి, హొళగుంద, కౌతాళం, ఆదోని, చిప్పగిరి, పత్తికొండ, ఆస్పరి మండలాల్లోని 80 వేల ఎకరాలకు సాగునీరు, 253 గ్రామాలకు తాగునీరు అందించవచ్చని అధికారులు ఏనాడో ప్రభుత్వాలకు చెప్పారన్నారు. నగరడోనా రిజర్వాయర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిర్మాణాల దశలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, యువతకు ఉపాధి కల్పించేందుకు, విద్యారంగం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నెలరోజులు పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, యువత ఉద్యమానికి తోడ్పాటందించాలని కోరారు. సిపిఎం ఆలూరు మండల కార్యదర్శి షాకీర్, హాలహర్వి నాయకులు కృష్ణ, డివైఎఫ్ నాయకులు మైనా పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమం

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్

ప్రజాశక్తి - నందవరం

కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉద్యమం నిర్వహించబోతున్నామని, ఈ ఉద్యమంలో అన్ని తరగతుల ప్రజలూ భాగస్వామ్యం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, రంగప్ప కోరారు. గురువారం మండలంలోని నాగులదిన్నె, గురజాల, రాయచోటి, మిట్టా సోమాపురం గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు కొన్ని సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలపై స్థానిక సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేటి పాలకులు ప్రజల, ప్రాంతాల సమస్యలను పక్కనపెట్టి, వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా పనులు చేసుకుపోవడం ద్వారా జిల్లా ఎడారిగా మారిందని తెలిపారు. ప్రతిపక్షాలు సైతం అవినీతిపై మాట్లాడటానికి మాత్రమే పరిమితమై, ప్రాంతాల అభివృద్ధి మాటను పక్కన పెడుతున్నాయని విమర్శించారు. అందుకే గ్రామగ్రామాన ప్రజాసమస్యలను ప్రధాన అజెండా చేయడంలో భాగంగా ఈనెల 5 నుంచి 14 వరకు సర్వేలు నిర్వహించి, సమస్యలు సచివాలయాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. 15 నుంచి 20 దాకా జీపుజాతాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి, 26 నుంచి 31 వరకు వందలాది మందితో ఆదోని నుంచి కర్నూలు కలెక్టరేట్ వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. నీళ్ల కోసం, నిధుల కోసం వెనుకబడిన ప్రాంత అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించే ప్రజా ఉద్యమంలో అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. మండల నాయకులు దేవపుత్ర, స్వామి దాసు, ఎల్లేష్, రవి, నాగేష్, కోడ్డన్న, దేవదాసు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం...

- 'గడపగడపకు'లో మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి-ఆలూరు

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. గురువారం మండలంలోని ఎ.గోనెహాల్ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రూ.25 లక్షలతో నిర్మించిన గోడౌన్లను మంత్రి ప్రారంభించారు. రిలయన్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధికారి సురేంద్రనాథ్, జిల్లా అధికారి కుమారస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు. 20 గ్రామాలకు చెందిన 2,370 మంది తొలకరి రైతులు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యులుగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జయరామ్ మాట్లాడారు. రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తున్నామని, ప్రతేడాది పంటలు నష్టపోయిన రైతులకు బీమా రూపంలో సహాయం చేస్తున్నామని తెలిపారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను ఆర్‌బికెల వద్ద అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మనేకుర్తి గ్రామంలో సచివాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు సేవలు ఎలా అందుతాయని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పంటల బీమా రూపంలో 8న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నారాయణస్వామి, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి రంగమ్మ, మండల కన్వీనర్ వీరేష్, సచివాలయ కన్వీనర్ ఈరన్న, వైస్ ఎంపిపి భర్త శ్రీధర్, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీంనాయుడు, తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపిడిఒ అల్లాబకాష్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ డాక్టర్ నాయక్, రిలయన్స్ ఫౌండేషన్ సిఇఒ రామాంజనేయులు, బిడిఒలు సోమనాథ్ గౌడ్, వీరేశప్ప, పంపాపతి, శివరాం రెడ్డి, మధు మాలతి, వైసిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు

డి పట్టా ఇచ్చారు.. ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు

- సాగులో లేని వ్యక్తిపై ఆన్‌లైన్‌లో నమోదు
- న్యాయం చేయాలని బాధితుల ఆవేదన
- రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి - దేవనకొండ


డి పట్టా చూపుతున్న బాధిత రైతులు

రెవెన్యూ అధికారుల తప్పిదాలతో భూ సమస్యలు తలెత్తి ఘర్షణలు జరిగి కేసులు నమోదు చేసుకున్న పరిస్థితులు మండలంలో అనేకం. ఈ కోవకే చెందిన ఓ వివాదాస్పద భూమి వెలుగులోకి వచ్చింది. మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన ఈడిగ రంగేశ్వర గౌడ్‌కు మాచాపురం రెవెన్యూ పరిధిలో 697/1 సర్వే నెంబర్‌లో 1.48 ఎకరాలకు 2005 సంవత్సరంలో డి పట్టా ఇచ్చారు. తాము సాగులో ఉన్నప్పటికీ రెవెన్యూ రికార్డులో ఆన్‌లైన్ నమోదు కాలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో గతంలో పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి గ్రామానికి చెందిన కొప్పెల మదన గోపాల్ అనే వ్యక్తిపై సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ నమోదు చేశారు. విషయం తెలుసుకున్న తమ కుటుంబ సభ్యులు ఏ విధంగా ఆన్‌లైన్ చేసుకున్నారని ప్రశ్నించగా ఘర్షణకు దిగి కేసులు నమోదయ్యాయని బాధిత రైతు తెలిపారు. ఆన్‌లైన్ నమోదుపై అప్పటి తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా వివాదస్పద భూమిగా లాక్ చేశారు. వివాదస్పద భూమిపై కోర్టు పరిధిలో కూడా ఉంది. ప్రస్తుత రెవెన్యూ అధికారులు వివాదస్పద భూమి ఆన్‌లైన్ లాక్ తెరిచారని బాధిత రైతు సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఆయన తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌తో మాట్లాడారు. వివాదస్పద భూమికి సంబంధించిన కేసు నమోదు, కోర్టు కేసు వివరాలు సమర్పిస్తే బాధిత రైతుకు న్యాయం చేస్తామని తహశీల్దార్ తెలిపారు.

నాణ్యత లేకుండా 'గాజులదిన్నె' పనులు

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేం సిద్ధం
- కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని గాజులదిన్నె ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు పెంపు పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం ప్రాజెక్టు ఆనకట్ట పనులను టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి, సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ పరమేశ్వర రెడ్డి, రంగున్ బాషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గాజులదిన్నె ప్రాజెక్టు ఈ ప్రాంతంలో తాగు, సాగునీటికి చాలా ముఖ్యమైన పెద్ద ప్రాజెక్టు అని తెలిపారు. ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు పనులు సరైన పర్యవేక్షణ, నాణ్యత లేకుండా నాసిరకంగా జరుగుతున్నాయని చెప్పారు. కట్ట బలోపేతం కోసం రాతి కటకం కూడా సరిగా లేదని విమర్శించారు. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులకు ప్రాజెక్టుల పనులపై అవగాహన లేదన్నారు.

ముందస్తు ఎన్నికలపై భయం లేదు.. ఎప్పుడొచ్చినా సిద్ధం

ముందస్తు ఎన్నికలంటే టిడిపికి భయం లేదని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధమని, వైసిపికే ఎన్నికలంటే భయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సరైన పాలన అందించడంలో విఫలం చెందాయని విమర్శించారు. ఫలితంగా రాష్ట్రంలో టమోటా, మిర్చిలాంటి కూరగాయలతో పాటు నిత్యావసరాల ధరలు చుక్కలనంటాయని తెలిపారు. అనంతరం అక్కడే ఉన్న ఇరిగేషన్ శాఖ జిల్లా ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, జిడిపి డిఇ చోలానాయక్‌తో ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరు, పురోగతి వివరాలు తెలుసుకున్నారు. మాజీ సర్పంచి రంగముని, యూనుస్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, చెన్నల రాయుడు, కౌలుట్ల నాయుడు, బాబు నాయుడు పాల్గొన్నారు.


గాజులదిన్నె ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న కోట్ల

'అమ్మఒడి' పేదలకు వరం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోని

అమ్మఒడి పథకం పేద విద్యార్థుల పాలిట గొప్ప వరమని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్దహరివాణం జడ్‌పి హైస్కూల్‌లో 'అమ్మఒడి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జగనన్న గోరుముద్ద ద్వారా వారికి పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వదిలేయకుండా వారు ఎలా చదువుతున్నారో ఎప్పటికప్పుడు వాకబు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఎంఇఒ శివరాములు, శ్రీనివాసులు, జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల దేవి, ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, సర్పంచి రాము, విద్యా కమిటీ ఛైర్మన్ బాలప్ప, మాజీ ఛైర్మన్ సున్ను సాబ్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కోరారు. మండలంలోని పెద్దహరివాణం గ్రామ సచివాలయంలో సర్పంచి రాము అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.వైస్ ఎంపిపి పుష్పలత, ఎంపిటిసి బసవరాజ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాగమల్లయ్య, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజ్, ఎపిఒ చంద్రశేఖర్, ఎపిఎం జనార్ధన, విద్యుత్ ఎఇ చెన్నయ్య, హౌసింగ్ అధికారి తిక్కన్న, పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.


కంది విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

కంది సాగును ప్రోత్సహించేందుకే

కంది సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో కంది మినీకిట్లను పంపిణీ చేశారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు కళావతి, సమాధానం పాల్గొన్నారు.

'గడపగడపకు'తో సమస్యలు పరిష్కారం

'గడపగడపకు మన ప్రభుత్వం'తో ప్రజల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. పెద్దహరివాణ గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎపిఒ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరేష్, వెటర్నరీ డాక్టర్ క్రాంతి కుమార్, వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజ్, హనుమంతప్ప, గర్జప్ప, వీరేష్, కుప్పలదొడ్డి మార్లింగప్ప, వాటర్ షెడ్ ఛైర్మన్ సంతోష్, మీసేవ నాగరాజ్, బలరాం, నాగరాజ్, గాదిలింగప్ప పాల్గొన్నారు.


ఎస్ఎస్ ట్యాంకులో నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నీటిని పొదుపుగా వాడుకోవాలి

- కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణానికి ప్రధాన తాగునీటి వనరులైన బసాపురం ఎస్ఎస్ ట్యాంకులో నీటి సామర్థ్యం 30 రోజులకు సరిపడ ఉండడంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం బసాపురం ఎస్ఎస్ ట్యాంకును మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డితో కలిసి నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో తుంగభద్ర డ్యామ్‌లో నీటి సామర్థ్యం తక్కువగా ఉందని సంబంధిత అధికారులు తెలిపారని అన్నారు. ఎల్ఎల్‌సి కాలువకు నీరు సరఫరా ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. తాగునీటిని వృథా చేయకుండా అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా రోజూ 26 ఎంఎల్‌డి నీటిని పంపింగ్ చేస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజినీర్ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సమస్యల పరిష్కారమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 23వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. వార్డు పరిధిలోని కొన్ని వీధుల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రజలు ఆయన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. ఈ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయాలని ఒక ప్రణాళిక ప్రకారం సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు.


ప్రభుత్వ లబ్ధిపత్రాలను అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డి

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్. నెం.560/2018

సి.సాయిబాబా. ...వాది

-ఎదురి-

కె.రంగనాథ్ తండ్రి కె. రంగప్ప, అడ్వకేట్, ఇంటి. నెం.40/354-39ఎ,1వ అంతస్తు, విద్యానగర్, పార్కురోడ్డు, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సుమన్సు

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.17,187౹00లు ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 18-7-2023వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా:18-7-2023

ఎం. ఆర్. కృష్ణ
యస్. పాపన్న
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఐ.పి నెం.14/2023

కె.కిరణ్మయి. ...అర్జీదారు

-ఎదురి-

పోతుల సుబ్రహ్మణ్యం వగైరా. ....రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడం మేమనగా పైనంబర్ ఐ. పి లో అర్జీదారు అయిన కె. కిరణ్మయి భర్త కె. మధు, ఇంటి. నెం.6/96, పోలీసుకాలనీ, బి. తాండ్రపాడు గ్రామం, కర్నూలు జిల్లా అను ఆమె తనను దివాళాదారునిగా తీర్మానిచమని కోరుతూ పై కోర్టులో దివాళా అర్జీ దాఖలు చేసినది. ఇందులో ఎవరికైన ఆక్షేపణ ఉన్న 17-07-2023 వ తేది పగలు 10.30గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల పరోక్షమున విచారించి తీర్మానిచబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 17-7-2023

యస్. అహ్మద్ బాషా
అర్జీదారు పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్.నెం.1307/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, పూల బజార్ బ్రాంచ్, ...వాది

-ఎదురి -

1. కానికా అంపయ్య
2. మధు గుండు రాము. ...ప్రతివాదులు

ప్రతి వాదులకు దావా సమన్సు

1.కానికా ఆంపయ్య తండ్రి కె.ఈరన్న, ఇంటి. నెంబర్.12 /35, ఫోర్ట్, కర్నూలు.
2. మధు గుండు రాము తండ్రి ఎం.ఆదెన్న, ఇంటి. నెంబర్. 41 /544, ఓల్డ్ టౌన్,కర్నూలు

వాది తన బాకీ రాబట్టుకొనుటకు ప్రతి ఓవాదులు అయిన మీపైన పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ప్రతివాదులు అయిన మీకు ఎలాంటి ఆక్షేపణ ఉన్నచో పై కోర్టు ఎదుట 16-08- 2023వ తేదీ ఉదయం 10:00 గంటలకు మీరు గాని మీ తరపు వకీల్ ద్వారా కానీ పైకోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపగలరు. లేని ఎడల మీ పరోక్షమున పై దావాని విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 16-8-2023

కె.శ్రీధర్,
వాది పరం న్యాయవాది, కర్నూలు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఛైర్మన్ గోవర్ధన

'జగనన్న సురక్ష' ద్వారా ఉచిత సర్టిఫికెట్లు : సొసైటీ ఛైర్మన్

ప్రజాశక్తి - ఆస్పరి

'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన ఉచిత సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య తెలిపారు. గురువారం మండలంలోని బిల్లేకల్ సచివాలయంలో సర్పంచి శ్రీనివాసులు అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు అవసరమయ్యే క్యాస్ట్, ఇన్‌కమ్, పొసిసన్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం అర్హులైన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. మండలంలోని ములుగుందం సచివాలయం-2లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ రాణెమ్మ, ములుగుందం ఎంపిటిసి వీణారెడ్డి, బిల్లేకల్లు ఎంపిటిసి సుంకులమ్మ, ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, సిఇఒ అశోక్, నాయకులు హనుమంతు రెడ్డి, నాగరాజు, శివమూర్తి, ప్రభాకర్ రెడ్డి, తిమ్మప్ప, ప్రకాష్, చంద్ర, సొసైటీ మాజీ డైరెక్టర్ జీవన్ కుమార్ పాల్గొన్నారు.

8 వేల కొబ్బరి మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఎంపిడిఒ గీతావాణి, ఎపిఒ చంద్రశేఖర్ చేతులమీదుగా కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం కింద చిన్న, సన్నకారు (జాబ్‌కార్డు ఉన్న) 86 మంది రైతులకు సంబంధించి 111 ఎకరాల్లో 8 వేల కొబ్బరి మొక్కలను పంపిణీ చేశామన్నారు.


కొబ్బరి మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ గీతావాణి

జగన్ హయాంలో అభివృద్ధి శూన్యం

- టిడిపితోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని, ప్రభుత్వ నిధులన్నీ నేతల జేబుల్లోకి వెళ్తున్నాయని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి విమర్శించారు. గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఆదోనిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సుయాత్ర సాగింది. ముందుగా నియోజకవర్గంలోని చాగి గ్రామం వద్ద బస్సుయాత్రకు టిడిపి నాయకులు స్వాగతం పలికారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీనాక్షి నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల మాట్లాడారు. జిల్లాలో ఆర్‌డిఎస్, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను నిర్మించి వేలాది ఎకరాలకు సాగునీరు అందించాలని అప్పటి ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తాను డిమాండ్ చేసినట్లు తెలిపారు. చంద్రబాబు స్పందించి వెంటనే రూ.1500 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఆ పనులను తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మాజీ మంత్రి కెఇ.ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకాలను ప్రకటించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి తరపున ఆదోని ఎమ్మెల్యేగా మీనాక్షి నాయుడును గెలిపించాలని కోరారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, సీనియర్ నాయకులు మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్, బసాపురం రామస్వామి, ఉమ్మి సలీం ఫక్రుద్దీన్, రామచంద్రప్ప, సోమశేఖర్ రెడ్డి, వి.ఎం.గోపాల్‌లు ఆలూరు రోడ్డులోని మహాయోగి లక్ష్మమ్మ ద్వారం వద్ద స్వాగతం పలికారు.


స్వాగతం పలికేందుకు తరలి వస్తున్న మీనాక్షి నాయుడు గ్రూపు


స్వాగతం పలుకుతున్న గుడిసె కృష్ణమ్మ, మదిరే భాస్కర్ రెడ్డి గ్రూపు



జగన్మోహన్ రెడ్డితోనే ప్రజల వద్దకు పాలన

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే ప్రజల వద్దకు పాలన సాధ్యమైందని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చూడి, లింగాలదిన్నె గ్రామాల్లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, చూడి సర్పంచి లక్ష్మి, లింగాలదిన్నె సర్పంచి వీరభద్ర గౌడ్, కౌతాళం సర్పంచి పాల్ దినకరన్, వైసిపి నాయకులు చౌదరి బసవరాజ్, వెంకట్రామిరెడ్డి, ఉప్పులప్ప, రమేష్, గోవిందు పాల్గొన్నారు.

ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలిస్తాం...

- వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ మణిమంజరి అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి తెల్లబండ్ల భీమయ్య మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఏదో పథకం రూపంలో సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ సమయంలో పలువురు మహిళలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, వాటి పరిస్థితి చెప్పండంటూ, మరి కొందరు తమకు పథకాలేమీ అందలేదని నిలదీశారు. ఇందుకు సర్పంచి తెల్లబండ్ల భీమయ్య స్పందిస్తూ... నిత్యావసర వస్తువుల ధరలు దేశం మొత్తం ఇలాగే ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాలు అందలేదని ప్రశ్నించిన వారి వాలంటీర్లను వేదిక వద్దకు పిలిచి అందరి సమక్షంలో ఏయే పథకం అందుతుందో వివరించారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి మాట్లాడారు. మంత్రాలయంలో ఇళ్ల స్థలాలు సమస్య ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రతిసారీ ఈ విషయంపై గుర్తు చేసి, మరో 20 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే విధంగా సహకరించాలని కోరారని చెప్పారు. రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో సమస్యకు పరిష్కారం త్వరలో లభిస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం అర్హత ఉండి వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి నారాయణ స్వామి, ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వేద స్వరూప, ఇఒ నాగరాజు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, నాయకులు గోర్కల్ కృష్ణ స్వామి, జనార్దన్ రెడ్డి, శివకుమార్, జగదీష్ స్వామి, వీరారెడ్డి, రామకృష్ణ, అబ్రహాం, ప్రభుదాస్ పాల్గొన్నారు.


నాయకులు, అధికారులను నిలదీస్తున్న మహిళ



అర్హులందరికీ న్యాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులైన ప్రజలందరికీ న్యాయం చేకూరుతుందని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ 100వ వార్డు సచివాలయం పరిధిలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ధృవీకరణ పత్రాలను అర్జిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సాంబశివ రావు, రాచపూడి గిప్సన్, కన్వీనర్లు కరీమ్, ముజంబీల్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పసుపుల మా భాష, నాయకులు పాల్గొన్నారు. **కోడుమూరు :** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికీ కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డుకు సంబంధించిన వంటి పలు రకాల సేవలను జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలను అర్జిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ విజయకుమార్ యాదవ్, మిన్నెల్ల, చింతల మధు, మదన్, నాగేంద్ర బాబు, గిరి, రవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తుగ్గలి

గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పెడుతున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పత్తికొండ శాసనసభ్యులు శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని పెండేకల్లు ఆర్ఎస్‌లో జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది వివిధ రకాల రోగాలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. అలాంటి వారి కోసం ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం గ్రామాల దగ్గరకే వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే బీపీ, షుగర్, రక్త పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ ఎస్వీ చంద్రశేఖర్, డాక్టర్ చెరకు రాఘవేంద్ర, డాక్టర్ కృష్ణ, డిఎంఓ, డీజీఎమ్ రమణ బాబు, సీనియర్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



10, 11న ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10, 11వ తేదీలలో కర్నూల్‌లోని ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు జె.మోహన్ కోరారు. గురువారం స్థానిక సిఐటియు ఆఫీసులో ధర్నా గోడపత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువులు ధరలు భారీగా పెరుగుతున్నాయని, ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచలేదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా పెంచుతానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. అంగన్వాడీల కేంద్రాలను పర్యవేక్షణల పేరుతో కమిషనర్, ఎంఎస్‌కె, ఎంఆర్ఓ, ఎంపీడీవో, రాజకీయ నాయకులు ఇలా అనేక మంది అంగన్వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాజకీయకక్షలతో నిర్దాక్షణంగా అక్కడికక్కడే కొంతమంది అంగన్వాడీలను చంపారని, చనిపోయిన వారికి కనీసం మట్టి ఖర్చులు కూడా ఇచ్చే దిక్కు లేదని తెలిపారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన అంగన్వాడీల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, గ్రేడ్ సూపర్వైజర్ పోస్టులకు వయో పరిమితి తొలగించాలని, అంగన్వాడీలను అవమానించే వైయస్సార్ యాప్‌లో ఒకటి, రెండు, తొమ్మిది కొత్త వర్షన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఏ, బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, గ్రాడ్యుటీ, కనీసం వేతనం, పిఎఫ్, పిఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్లతో సాధన కోసం ఈ నెల 10, 11వ తేదీల్లో కర్నూల్‌లోని ధర్నా చౌక్‌లో జరిగే ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సువాసిని, మండల నాయకురాలు మద్దమ్మ, సుజాత, సునంద, సుబ్బమ్మ, రామలక్ష్మి, విజయ కుమారి, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

26వ వార్డులో పేరుకుపోయిన సమస్యలు

- తారకరామ కాలనీలో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 26వ వార్డులో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని సిపిఎం ప్రతినిధి బృందం తెలిపింది. గురువారం తారకరామ కాలనీలో సిపిఎం బృందం పర్యటించింది. ప్రజలు తమ సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. తారకరామా కాలనీలో గత ఐదు రోజులుగా నీళ్ళు రావడం లేదని, గతంలో బాగా వచ్చేవని, కొత్తగా వేసిన పైప్‌లైన్ తరువాత నీళ్ళు రావడం లేదని ప్రజలు వివరించారు. తారకరామా కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాలు కురిస్తే ప్రతీరోజూ బ్రిడ్జి క్రింద మోకాళ్ల లోతు నీరు నిలబడి రాకపోకలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందన్నారు. నీళ్ల నిలబడి స్టాక్ ఉండడం వలన దుర్వాసన వస్తుందని ప్రజలు తెలిపారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ తారకరామా కాలనీ, రాజీవ్ కాలనీ, రైల్వే ప్రహరీ గోడ మధ్య సిసి రోడ్డు కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా, క్రిష్ణానగర్ కార్యదర్శి యం లక్ష్మయ్య, రవికుమార్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం ప్రతినిధి బృందం

కెఇ కుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి

ప్రజాశక్తి - పత్తికొండ

కెఇ కుటుంబంపై వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి పేర్కొన్నారు. గురువారం పత్తికొండలోని టిడిపి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి తిరుపాల్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు మాట్లాడారు. మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ఏనాడు ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించలేదని, ఆ కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. టిడిపి హయాంలో పత్తికొండను కొన్ని వేల కోట్ల రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో 2019 ఎన్నికలలో ప్రజలను ఒక్క ఛాన్స్ అనడంతో జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇచ్చారని, అందులోనే భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గెలిచారు తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కేఈ కృష్ణమూర్తి హయాంలో హంద్రీనీవా కాలువ ద్వారా 68 చెరువులకు నీటిని నింపే కార్యక్రమంను ప్రారంభించి 80 శాతం పనులు పూర్తి చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి 20 శాతం పనులు చేయకుండా కాలయాపనతో పబ్బం గడుపుతున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగుతుందని, మహిళలు, దళితుల, విలేకరులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో వాకిటి శ్రీనివాసులు, కడవల సుధాకర్, రాజు, తిప్పన, ఉప్పర లక్ష్మన్న, ఆంజనేయులు రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

అన్ని పంటలకూ బీమా కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - తుగ్గలి

రైతులు వేసిన అన్ని పంటలకు బీమాను కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన తహాశీల్దార్ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలో అధికారులు కేవలం మూడు పంటలకు మాత్రమే బీమా వచ్చే విధంగా చేశారన్నారు. కంది, టమోటా, ఆముదం తదితర పంటలకు బీమా ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం వేరుశనగ, పత్తి, ఆనియన్ తదితర పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ వచ్చిందని, మిగతా పంటలకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పినా తుగ్గలి మండలంలో మాత్రం కేవలం మూడు పంటలకు మాత్రమే బీమా మంజూరు చేయడం విచారకరమన్నారు. గతంలో రైతుల వేసిన అన్ని పంటలకు ప్రభుత్వం భీమా ఇచ్చిందని, ప్రస్తుతం కేవలం మూడు పంటలకు మాత్రమే బీమా ఇవ్వడం విచారకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు వేసిన అన్ని పంటలకు ఇన్సూరెన్స్‌ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్కు తెలుపుతామని తహసీల్దార్ హామీనిచ్చారు.

ఘనంగా థామస్ మన్రో వర్ధంతి

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో థామస్ మన్రో 197వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ మనోజ్ రెడ్డి థామస్ మన్రో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల పట్ల ప్రేమ అనురాగాలతో, నిజాయితీతో కూడిన సానుభూతి గల సునిశిత మేధావి థామస్ అని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విష్ణు ప్రసాద్, విఆర్వో కీర్తి కృష్ణ, భాష, మండల సర్వేయర్లు బీరప్ప, నారాయణ, తిమ్మయ్య, నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - వెల్దుర్తి

సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం వెల్దుర్తిలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం మండల నాయకుడు కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పుడు కొంతమందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామనడం దారుణమని అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళనలను మండలంలో జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, రామయ్య, ప్రసన్న, వెంకటేశ్వర్లు, రామేశ్వరి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

డిఎన్‌టి హాస్టల్‌ను పునరుద్ధరించండి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

దేవనకొండ మండలంలో మూతపడిన డిఎన్‌టి హాస్టల్‌ను పునరుద్ధరించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాకర్ల శాంతి కుమార్ కోరారు. గురువారం జిల్లా బీసీ సంక్షేమ మరియు సాధికార అధికారి వెంకటలక్ష్మిని ఆయన కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండల పరిధిలో 42 గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలు సంచార జాతులు పెద్ద ఎత్తున జీవనం సాగిస్తున్నారన్నారు. ఇక్కడ సరైన విద్య, సౌకర్యాలు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యనభ్యసించాల్సి వస్తోందని అన్నారు. కరోనా సమయంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిఎన్‌టి హాస్టలును మూసేశారన్నారు. తద్వారా సామాజిక తరగతుల విద్యార్థులకు విద్య దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో డిఎన్టి హాస్టల్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఇదే సమస్యపై ఇదివరకే ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూల్ నగరంలోని మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులకు కర్నూల్ ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం ట్రాఫిక్ నియమాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ డిఎస్పి మాట్లాడుతూ పిల్లలకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం చేసి లైసెన్స్ లేని విద్యార్థులకు వాహనాలు నడపరాదని, ఏదైనా యాక్సిడెంట్ చేస్తే ఎ1 ముద్దాయిగా పోలీస్ కేసులో ఇరుకుంటారని తెలిపారు. పోలీస్ కేసులలో ఉన్న స్టూడెంట్స్కు ఎలాంటి గవర్నమెంట్ ఉద్యోగాలు రావన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. స్నేక్ డ్రైవింగ్, రాంగ్ రూటు, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలను నడపడం చేయకూడదని తెలిపారు. ఇన్సూరెన్స్ లేని ఎలాంటి వాహనాలు కూడా నడపరాదని, హెల్మెంట్ ధరించి వాహనంలో నడపాలన్నారు. పాదచారులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు క్రాస్ చేయకూడదని, జీబ్రా లైన్స్ దగ్గరే చేయాలన్నారు. స్కూల్‌లో లైసెన్స్ లేని స్టూడెంట్స్కు వాహనాలు నడపటానికి అనుమతి ఇవ్వకూడదని, స్కూల్‌లో అలోవ్ చేయొద్దని హెడ్మాస్టర్, టీచర్స్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత జన బాంధవుడు జగ్జీవన్ రామ్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్: దళిత జన బాంధవుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు కొనియాడారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఐదు రోడ్ల కూడలిలో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

టిడ్కో గృహాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం

- రెండవ రోజు కొనసాగిన సిపిఐ రిలే దీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

టిడ్కో గృహాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యంలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం రెండోరోజు ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలే వైసిపి ప్రభుత్వం కూడా చేస్తుందని అన్నారు. తక్షణమే టిడ్కో గృహాలను, మధ్యలో ఆగిపోయిన ఇందిరమ్మ గృహాలను పేదలకు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, టిడ్కో గృహాల గురించి ఏమాత్రం ఆలోచించకుండా జగనన్న స్మార్ట్ కాలనీ పేరుతో కర్నూలు నగరానికి దాదాపుగా 20 కిలోమీటర్ల దూరంలో పసుపుల, రుద్రవరం గ్రామాలు దాటిన తర్వాత 20 వేల మందికి పట్టాలు ఇచ్చారని, పట్టాలు తీసుకొన్న పేదలు ఇండ్లలో భద్రంగా దాచుకున్నారు తప్ప ఆ ఇల్లు కనీసం పునాదులు తీసిన దాఖలాలు లేవన్నారు. కర్నూలు నగరంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఇచ్చిన స్థలాలకు నిర్మాణం గురించి ఏ రోజు కూడా అధికారులతో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు 2024లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. పేదలకు సొంతిల్లు కల నెరవేరే దాకా సిపిఐ పోరాటం చేస్తుందని, లబ్ధిదారులందరూ ఈ నెల 10వ తేదీ నగరంలోని కలెక్టరేట్ దగ్గర జరిగే మహాధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ దీక్షలకు ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, మహేష్, మాజీ కార్పొరేటర్లు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

బిటిఆర్ నగర్ సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

బిటిఆర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, వార్డు కార్యదర్శి బి.రాధాకృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం కర్నూల్ నగరంలోని 19, 20 వార్డులలో సిపిఎం బృందం పర్యటించి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. డ్రెయినేజీ కాలువలు లేకపోవడం వలన మురుగునీరంతా ఎక్కడా పోవడానికి వీలు లేక ఇళ్ళ ముందు నిలుస్తుందని అన్నారు. మురికి కూపాల వలె, దోమలకు, పందులకు నిలయాలుగా మారి, విష జ్వరాల బారిన పడుతున్నామని బిటిఆర్ నగర్ ప్రజలు తెలిపారు. బిటిఆర్ నగర్ కాలనీలో రోడ్లు వేయాలని చాలా కాలంగా ప్రజా ప్రతినిధులను, మున్సిపల్ అధికారులను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. వర్షాకాలంలో రోడ్లంతా బురదమయమై రాకపోకలకు చాలా ఇబ్బంది ఉందన్నారు. రాజకీయ నాయకులు శిలాఫలకాలు ఏర్పాటు చేసి శంకుస్థాపనలు చేశారు కానీ రోడ్లు వేయడం మరిచిపోయారన్నారు. బిటిఆర్ నగర్ పక్కన ఉన్న చెరువు కట్ట అండర్ గ్రౌండ్ చెరువు నీళ్ల పోయే తూము గోడలు, పిల్లర్లు, రియల్ ఎస్టేట్ అక్రమార్కులు ఆక్రమించుకోవడానికి తూమును పగలగొట్టి దాని గేట్లు తొలగించి ధ్వంసం చేశారన్నారు. ఈ తూము లేకపోతే చెరువు కట్ట నీళ్లన్నీ అక్కడే ఆగి పరిసర ప్రాంతాల్లోని కాలనీలు నీట మునిగే అవకాశం ఉందన్నారు. దీనిని అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ బిటిఆర్ నగర్‌లో డ్రెయినేజీ కాలువలు, రోడ్లు వేయాలని గతంలో చాలాసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, సచివాలయం అధికారులకు అర్జీలు ఇచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రోడ్లు, కాలువలు నిర్మించాలని, బిటిఆర్ నగర్ పక్కన ఉన్న చెరువు కట్ట తూమును తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని, తూముని పునర్నిర్మాణం చేయాలి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం వార్డు నాయకులు బి.శివకృష్ణ, సుబ్బరాయుడు, పెద్దబాబు, సత్యనారాయణ, భాష, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న నాయకులు

ఎపిని అప్పుల ప్రదేశ్‌గా మార్చిన సిఎం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నంద్యాల డిసిసి అధ్యక్షులు జె లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం నంద్యాల చెక్ పోస్ట్ కల్లూరు దామోదరం సంజీవయ్య భవనంలో పాణ్యం, నందికొట్కూరు నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఢిల్లీకి పోయిన ప్రతిసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమి సాధించలేకుండా నరేంద్ర మోడీ మోకాళ్ళ దగ్గర మోకరిల్లి రావడం తప్ప సాధించి ఏమీ లేదని అన్నారు. నరేంద్ర మోడీతో రాష్ట్రానికి రావాల్సినటువంటి విభజన చట్టంలోని హామీలను ఏమి సాధించారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అడగలేని చేతగాని ముఖ్యమంత్రిగా జగన్ మిగిలిపోయారని అన్నారు. ఎన్నికల కంటే ముందు 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధిస్తానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రధానమంత్రి దగ్గర మెడలు వంచుకోవడం అవమానం అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ హబీబ్ ఖాన్, జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు నాగలింగం, పాణ్యం నియోజకవర్గ కో ఆర్డినేషన్ సభ్యుడు సాంబశివుడు, ఓర్వకల్ మండల అధ్యక్షుడు వెంకట నాయుడు, పి దస్తగిరి, ఎల్ శేకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం : టిడిపి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అరాచకపాలన చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంచుతూ టీడీపీ మేనిఫెస్టోతో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడి రాజ్యం పోయి పేదోడి రాజ్యం రావాలన్నారు. పేదల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశంతోనే సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో కొంగనపాడు గ్రామ నాయకులు, నియోజకవర్గ బెస్త సాధికార కమిటీ సభ్యులు వినోద్, నాగయ్య, మురళి, గోపాల్ రెడ్డి, మద్దిలేటి, లక్ష్మన్న, గోరంట్ల,డీలర్ మాదన్న, మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకాటి మాధవి, మాదేష్, ఉలిందకొండ ఐవి రమణ, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి కెతురు మదు, ధనుంజయ, పెద్దకొట్టల రంగా రెడ్డి, శ్రీకాంత్, కరీం, షెక్ష, సుబ్బ రాయుడు, ఎర్రకత్వ శంకర్ నాయక్, వీర నాయక్ గ్రామ మండల పాల్గొన్నారు.



కొంగనపాడులో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న గౌరు చరిత రెడ్డి



ఇసుక అక్రమ రవాణాపై ఎస్ఐ దాడులు

ప్రజాశక్తి - సి బెళగల్

తిమ్మందొడ్డి సమీపంలో బెళగల్ ఎస్సై పీరయ్య ఇసుక అక్రమ రవాణాపై గురువారం దాడులు చేపట్టారు. చింతమానుపల్లెకు చెందిన బోయ రామకృష్ణ ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ ఆదాయాలకు తోడ్పడే విధంగా సహజ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనకుందని ఎస్సై పేర్కొన్నారు.

టెక్నాలజీతో మెరుగైన విద్యాబోధన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

టెక్నాలజీ వినియోగంతో మెరుగైన విద్యా బోధన విద్యార్థులకు అందుతుందని ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ యాజమాన్యంలోని కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగర పాలకోన్నత పాఠశాలలో రు.1.5 లక్షల ఖర్చుతో పాఠశాల విద్యలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించే లక్ష్యంతో అమర్చిన నెక్స్ట్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ వారి తరపున మహమ్మద్ ఇద్రిస్, సిఎస్ఆర్ మేనేజర్ పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసి ఉపాధ్యాయులందరికీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు మెరుగైన పాఠ్యాంశాల బోధన, టెక్నాలజీ వినియోగం, వివిధ సబ్జెక్టుల పాఠ్యాంశంల గురించి ఎలా వినియోగించాలనే అంశాలను వివరించారు.

జగన్ ఢిల్లీ పర్యటన బూటకం : టిడిపి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఒక బూటకమని, కేవలం కేసుల నుంచి తప్పించుకోవడానికే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర కుమార్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కేసులు, వివేకా హత్య కేసు నుంచి తప్పించుకోవడానికే అనుకూల మీడియాలో ముందస్తు ఎన్నికలంటూ ప్రచారానికి తెరలేపారన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. ఆ ఎన్నికల్లో గెలిచేది టీడీపీ మాత్రమే అన్నారు. ఏపీని అప్పులప్రదేశ్‌గా మార్చిన ఆర్థిక నేరస్తుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఎల్లమ్మ గుట్ట తండా విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

ప్రజాశక్తి - తుగ్గలి : తుగ్గలి మండలం ఎల్లమ్మగుట్ట తండాకు చెందిన విద్యార్థి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించాడు. జొన్నగిరి బాలుర వసతి గృహంలో పదవ తరగతి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన అంజి నాయక్‌కు వసతి గృహం ఏఎస్‌డబ్ల్యూఓ బాబు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో చదివి ఏకంగా ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు. కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థికి చదువే ఆధారంగా నిలుస్తుందన్నారు. ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన అంజి నాయక్‌కు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



డిజిటల్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అభివృద్ధికి నోచని 'యాటకల్లు'

- సచివాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని యాటకల్లు గ్రామంలో అభివృద్ధి నోచుకోవడం లేదని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు తెలిపారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో యాటకల్లు సచివాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయన్నారు. డ్రెయినేజీ కాలువలు లేక మురుగునీరు రోడ్డుపై చేరి సర్పంచి ఇంటిముందే గుంతలు పడినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని తెలిపారు. నిత్యం ఆస్పరి నుంచి కైరుప్పలకు వాహనాలు రహదారిపై వెళ్తుంటాయని చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించి, ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. యాటకల్లు గ్రామం నుంచి తొగలగళ్లు గ్రామం వరకు బిటి రోడ్డు వేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలిచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందించాలని కోరారు. అనంతరం డిజిటల్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, రామాంజనేయులు, రవి, మునిస్వామి, రామాంజనేయులు, మహానంది, వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తులకు రుచికరమైన భోజనం

- గోకుల్ విహార్ హోటల్‌ను ప్రారంభించిన సీతారామిరెడ్డి



ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని నలుమూలల నుంచి వచ్చే భక్తులకు రుచికరమైన ఫలహారాలు, భోజన సదుపాయం కల్పించాలని వైసిపి నాయకులు, ఎమ్మిగనూర్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డి కోరారు. ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో నూతనంగా నిర్మించిన గోకుల్ విహార్ హోటల్‌ను ప్రారంభించారు. గురువారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో ఈడిగ రవి కుమార్ గౌడ్, వాల్మీకి అంజి భాగస్తులుగా హోటల్ గోకుల్ విహార్‌ను వేద మంత్రాల మధ్య రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. హోటల్ విజయవంతంగా నడవాలని సీతారామిరెడ్డి ఆకాంక్షించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, నాయకులు శివకుమార్, జనార్ధన్ రెడ్డి, వికెసి.రఘు, కృష్ణయ్య శెట్టి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, శ్రీనివాస భవన్ హోటల్ నిర్వాహకులు మనోజ్, న్యూ రాఘవేంద్ర హోటల్ నిర్వాహకులు ఖాసీం పీరా, వార్డు సభ్యులు జగదీష్ స్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.



హోటల్‌ను ప్రారంభిస్తున్న సీతారామిరెడ్డి

మచ్చలేని మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

మచ్చలేని మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం తిమ్మారెడ్డి బస్టాండ్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... తంతి తపాల సేవలకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. సేవాతత్వమున్న మానవతావాదులు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, స్టేట్ డైరెక్టర్లు మంజుల రేణుక, శ్రీలక్ష్మి, జులేఖ, శ్రీదేవి, శోభ లత, నాగలక్ష్మి, కౌన్సిలర్లు గోవిందు, మాధవరెడ్డి, గంగాధర్, సురేష్, అబ్దుల్, సునర్ ఖాదర్, మలేకర్, గోవిందు, ఏసోబు, రామకృష్ణ, నాగరాజు, ఫయాజ్, చిన్న వీరప్ప, చిన్న ఈరన్న, దాసు, వెంకటేష్, వేణు, శంకర్ నగర్ నాగేంద్ర, సుధాకర్, సాంబ, హరి, లక్ష్మీనారాయణ, ఎరుకల రాముడు, బేల్దారి వెంకటేష్ పాల్గొన్నారు.



ఆదోనిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, మండల కార్యదర్శి బొగ్గుల అనిల్, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ మాట్లాడారు. దళితుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఆయన రాజకీయ ప్రస్తావనలో దళితులపై జరుగుతున్న దాడులు, అరాచకాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కూడా రాజకీయంగా ఎదగాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు పేతూరు నతానియేలు, అంజి, డేవిడ్, శేఖర్, సీమోను, మోహన్, గిరి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని కోట్ల క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ముగతి వీరారెడ్డి, ఆత్మ మండల మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు మేటి వలీ బాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, కంపాడు చిన్న రంగన్న, ఎస్.సాల్మన్, 6వ వార్డు శంకర్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కలీముల్లా, రంగస్వామి గౌడ్, సుందర్‌రాజు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, అడ్వకేట్ కిషోర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు హాలహర్వి గంధాలం ప్రభాకర్, డేవిడ్, ఆనంద్, మాజీ ఎంపిటిసి రాముడు, గాలెన్న, ఏసేపు, ఇజ్రాయేలు, హానోకు, ఎస్.నాగలాపురం మాజీ ఎంపిటిసి నాగరాజు, కంబాలదిన్నె రాముడు, కందనాతి దేవదాసు, బూదూరు యాకోబు, జకరయ్య, దావీదు పాల్గొన్నారు.



మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఎమ్మిగనూరు కోట్ల క్యాంపులో



మహాపాదయాత్రను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం, పులికనుమ ద్వారా కోసిగి మండల ప్రజలకు సాగు, తాగునీరు అందించి వలసలు ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదోని నుంచి ప్రారంభమై 31న కలెక్టరేట్ వరకు జరిగే సిపిఎం మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, కోసిగి మండల కన్వీనర్ రాముడు కోరారు. గురువారం కోసిగిలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన కోసిగి మండలం పూర్తిగా వెనుకబడిపోయిందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి సౌకర్యం లేక కేవలం వర్షాధారంపై పంటలు సాగు చేస్తున్నారని చెప్పారు. ఖరీఫ్ అనంతరం తట్టాబుట్ట సర్దుకుని పిల్లాపాపలతో గ్రామాలకు గ్రామాలే వలసలు వెళ్తున్నాయని తెలిపారు. మండలంలో రూ.260 కోట్లతో పులికనుమ ప్రాజెక్టు నిర్మించినా ఈ ప్రాజెక్టు నుంచి ఈ మండల రైతులకు, ప్రజలకు సాగు, తాగునీటికి నోచుకోలేకపోతున్నారని చెప్పారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టి, పులికనుమ ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరందించి వలసలు ఆపాలని కోరారు. మండలంలో ఎస్ఎస్ ట్యాంకు ఏర్పాటు చేసి అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో 50 పడకల ఆస్పత్రిని నిర్మించాలని తెలిపారు. కోసిగిలో రైతులు పండించిన పంటల నిల్వకు శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కోరారు. యువతకు ఉపాధి తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, కోసిగిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. వలసల కారణంగా డ్రాప్ అవుట్ తగ్గించేందుకు ఈ ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో వలసల నివారణకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం, పాలకుల దృష్టికి తీసుకెళ్లందుకే ఈనెల 26న ఆదోని నుంచి సిపిఎం మహా పాదయాత్ర ప్రారంభమై 31న కర్నూలు కలెక్టరేట్ చేరుకుంటుందని తెలిపారు. మండలంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల నాయకులు వీరేష్, హనుమంతు, వెంకటేష్, గోపాల్, ముకురన్న, ప్రకాష్, గుర్రం వీరేష్, కరెప్ప, రామకృష్ణ, చిన్నన్న, నరసింహులు, చింతకుంట ఈరన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశులు



దౌల్తాపురంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న అధికారులు

'జగనన్న సురక్ష'తో ప్రతి ఒక్కరికీ లబ్ధి

- తహశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న సురక్ష' ద్వారా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరిందని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే పరిష్కారం చూపుతున్నామని తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి సంజన తెలిపారు. గురువారం మండలంలోని దౌల్తాపురం గ్రామంలో సర్పంచి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు సుధీర్, సురేంద్ర ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. గ్రామ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సమస్యలున్న దరఖాస్తులను వివరించగా దరఖాస్తుదారులకు వెంటనే సంబంధిత ధ్రుపత్రాలను మంజూరు చేయించి వారి చేతికి అందించారు. తహశీల్దార్ మాట్లాడుతూ... పథకాలు వర్తించలేని వారు ఉన్న వెంటనే ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సూపర్‌వైజర్ ప్రసూన, విఆర్‌ఒ రంగన్న, వైసిపి సీనియర్ నాయకులు షేకన్న, దామోదర, ఆటో సుంకన్న, షేకన్న పాల్గొన్నారు.

విత్తన షాపులపై విస్తృత దాడులు

- రూ.29 లక్షల విలువ చేసే విత్తన అమ్మకాల నిలిపివేత

- అనుమతుల్లేని విత్తనాలు అమ్మితే చర్యలు

- జెడిఎ వరలక్ష్మి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో విత్తన షాపులపై గురువారం వ్యవసాయ అధికారులు డిఆర్‌సి ఎడిఎ వెంకటేశ్వర్లు, ఎడి శశిధర్ దాడులు నిర్వహించారు. సరైన అనుమతి పత్రాలు లేని విత్తన అమ్మకాలపై 'స్టాప్ సేల్' విధించినట్లు జెడిఎ పిఎల్.వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు డివిజన్లలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ బృందాలు దాడులు చేసి, తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గోనెగండ్లలోని లక్ష్మీ నరసింహ ట్రేడర్స్, కిరణ్ హైబ్రిడ్ సీడ్స్ దుకాణాల్లో తనిఖీలు చేసినట్లు చెప్పారు. అనుమతుల్లేకుండా అమ్ముతున్న రూ.29 లక్షల విలువ చేసే పత్తి, మిర్చి, కంది, కూరగాయల విత్తనాల అమ్మకాలను నిలిపివేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, గోనెగండ్ల ఎఒ జి.హేమలత పాల్గొన్నారు.



షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న జెడిఎ వరలక్ష్మి

కలెక్టరేట్ వద్ద నిరసనను జయప్రదం చేయండి

- సిఐటియు మండల కార్యదర్శి జయరాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి ఈనెల 10, 11న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు సమావేశంలో సిఐటియు మండల అధ్యక్షులు విశాలాక్షి ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ కేటాయింపు పెంచాలని, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, హుస్సేనమ్మ, భీమేశ్వరి, కల్యాణి, శాంతి పాల్గొన్నారు.

హోటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు

ప్రజాశక్తి - ఆదోని

హోటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో ఆదోనికి చెందిన నాయకులకు స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆదోని హోటల్ అసోసియేషన్ కార్యదర్శి వీరేష్ మాట్లాడారు. విజయవాడలో హయత్ ప్లస్ మీటింగ్ హాలులో ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగిందన్నారు. సమావేశంలో ఎపి హోటల్ అసోసియేషన్ కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా టి.వీరేష్‌కు చోటు కల్పిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమావేశానికి ఆదోని నుంచి ఇంటర్నేషనల్ లాడ్జి యాజమాని ఎస్.అన్సర్ బాష (అనుభయ్), ఎన్‌కె.సోమశేఖర్, శ్రీగౌరీ గణేష్ హోటల్ యజమాని, సి.వీరేష్ శ్రీనివాస్ భవన్ యజమాని కె.కిరణ్ కుమార్, తుల్జా భవాని యజమాని ప్రవీణ్ కుమార్, మల్లికార్జున, వీరన్న గుప్తా, తరలి వచ్చామన్నారు. హోటల్ నిర్వాహకులకు భద్రత కల్పించాలని అసోసియేషన్ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరామన్నారు. సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లామన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో

విద్యావ్యవస్థ నాశనం

- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక హెచ్‌ఆర్‌బి కల్యాణ మండపంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల శిక్షణ తరగతులు నిర్వహించారు. 'జాతీయ నూతన విద్యా విధానం'పై పలువురు మాట్లాడి, ఎఐఎస్ఎఫ్ భవిష్యత్తు కార్యాచరణపై ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి బోధించారు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.జాన్సన్ బాబు, కె.శివారెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసే పద్ధతుల్లో ఉందన్నారు. ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ముందు మహా ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, శ్రీరాములు, అనంతపురం జిల్లా అధ్యక్షులు కుళ్లాయి స్వామి, నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయ, సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఎఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా నాయకులు షాబీర్, విజయేంద్ర, రంగస్వామి, శరత్, థామస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలి

- అంగన్వాడీ నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో 'ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి' అనే గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేక ఏళ్లుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వంటివి అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. అంగన్వాడీ నాయకులు భార్గవి, మంగమ్మ, సరోజ, ఎర్రమ్మ పాల్గొన్నారు.



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అంగన్వాడీలు

ప్రజా సమస్యలను పరిష్కరించండి

- సచివాలయ అధికారికి సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని 19వ వార్డు మండగిరి, ఆర్‌టిసి కాలనీ, దివాకర్ రెడ్డి నగర్ ఏరియాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ నాయకులు వీరేష్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయ అధికారి చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌టిసి కాలనీ దగ్గర ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి కావడం లేదని తెలిపారు. మండగిరి కాలనీలో ఉన్న ఉప్పు నీటి ట్యాంకు కనీసం మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. మండగిరిలో కల్వర్టు లేక మురుగునీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చాలని, రోడ్డు వేయాలని కోరారు. ఆర్‌టిసి కాలనీలో ఉన్న పార్కులో చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోహన్, జమీర్, బోబ్బులు పాల్గొన్నారు.



సచివాలయ అధికారి చంద్రకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

అడుగంటిన 'హానవాళ్'

- ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆదోని

మండలంలోని హానవాళ్, జి.హోసళ్లి, కడితోట, కౌతాళంలోని 5, 6 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే హనవాళ్ ఎస్ఎస్ ట్యాంకు అడుగంటిందని, ఆ గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, మండల నాయకులు పి.బాష తెలిపారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో హానవాళ్ ఎస్ఎస్ ట్యాంకును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేవలం రెండు, మూడు రోజులకు సరిపడే నీళ్లు మాత్రమే నిల్వ ఉన్నాయని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గ్రామాల్లో తాగునీరు సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అక్కడక్కడ ఉన్న బోరుబావులు మరమ్మతులు చేయడం లేదా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని కోరారు. సిపిఎం శాఖ కార్యదర్శి దస్తగిరి బాష, సభ్యులు అబ్దుల్ రహీం, పాండు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

- ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ తేజస్విని

ప్రజాశక్తి - ఆదోని

మొక్కలను నాటడంతోపాటు పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పి.తేజస్విని తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్‌జిఒస్ కాలనీలో భాష్యం స్కూలులో ప్రిన్సిపల్ సదాశివ ఆధ్వర్యంలో వనమహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొక్కలను పెంచడం వల్ల వర్షాలు సరైన సమయంలో కురవడానికి తోడ్పడతాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయన్నారు. మానవాళికి అవసరమైన ఆక్సిజన్ కూడా సమృద్ధిగా లభిస్తుందని తెలిపారు. మొక్కల పెంపకం పట్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ అంజి, ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు చిట్టిబాబు, ఫ్రాన్సిస్, ప్రియాంక, గీత, పరశురాం, గ్రేస్, కౌసర్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఫారెస్టు రేంజ్ ఆఫీసర్